# చెంచుల సర్వతోముఖాభివృద్ధికి కృషి

- కేంద్ర మినిస్టరీ ఆఫ్ ట్రైబల్ అఫైర్స్ అసిస్టెంట్ కమిషర్ హార్ష్అగ్నిహోత్రి

పెద్దేముల్, డిసెంబర్ 29 : చెంచు జాతి ప్రజలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికే పీఎం జన్‌మాన్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు కేంద్ర మినిస్టరీ ఆఫ్ ట్రైబల్ అఫైర్స్ అసిస్టెంట్ కమిషర్ హార్ష్అగ్నిహోత్రి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ కోటాజీ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చైతన్య నగర్ గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని అన్ని వాడలను తిరిగి చెంచు ప్రజల స్థితిగతులు, నివసించే విధానం, ఇతర అంశాలను ప్రజలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 16 గ్రామ పంచాయతీల్లో 22 అనుబంధ గ్రామాలు చెంచు జాతికి చెందినవిగా గుర్తించినట్లు తెలిపారు. అందులో భాగంగా జనవరి 15వ తేదీన దాదాపు 9 శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్‌తో చైతన్య నగర్‌లో పెద్ద సదస్సును ఏర్పాటు చేస్తారన్నారు. సదస్సులో చెంచు జాతి ప్రజల కనీస అవసరాలపై సమీక్షించి, వారి సమస్యల పరిష్కారానికి దారి చూపిస్తామన్నారు. దాదాపు 632 జనాభా గ్రామంలో ఉండగా 150 ఇండ్లు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లలిత, పంచాయతీ కార్యదర్శి నాగరాణి, లోన్‌ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



పెద్దేముల్ : చైతన్య నగర్‌లో సమస్యలను వింటున్న కేంద్ర మినిస్టరీ ఆఫ్ ట్రైబల్ అఫైర్స్ అసిస్టెంట్ కమిషనర్ హార్ష్అగ్నిహోత్రి, జిల్లా అధికారులు

**చెంచుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి**

కడ్తాల్ : కేంద్ర ప్రభుత్వం చెంచుల అభివృద్ధికి కృషి చేస్తున్నదని ఎన్ఎస్‌టీఎఫ్‌డీసీ జిల్లా అధికారి కృష్ణవేణి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అన్మాస్‌పల్లి గ్రామ పంచాయతీలో గల జమ్ములబావి తండాలోని చెంచు కాలనీని అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా తండాలో ఎన్ని చెంచు కుటుంబాలు ఉన్నాయి, ఏయే ప్రభుత్వ పథకాలు అందుతున్నాయి తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. చెంచు కుటుంబాలకు కౌసిల్ వికాస్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, కిసాన్ క్రెడిట్ కార్డులను అందజేయడంతోపాటు ఆధార్‌కార్డులను నవీకరిస్తామని తెలిపారు. కాలనీల్లో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో డీటీడబ్ల్యూవో రామేశ్వరీదేవి, శ్రీనివాస్, శ్రీధర్, హెచ్‌డబ్ల్యూవో రామచంద్రయ్య, చెంచు నాయకుడు రాములు తదితరులు పాల్గొన్నారు.

## రైస్‌మిల్లు పనులను నిలిపి వేయాలి



ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

ఇబ్రహీంపట్నంరూరల్, డిసెంబర్ 29 : ఎలిమినేడు, కప్పాడు గ్రామాల మధ్య ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న రైస్‌మిల్లును వెంటనే తొలగించాలని శుక్రవారం ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అన్ని రకాల అనుమతులు తీసుకున్నామని చెప్పి నిర్మాణ పనులు చేపడుతున్నారని వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కృపేశ్, వైస్‌ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు నిట్టు జగదీశ్వర్, సీపీఎం మండల కార్యదర్శి జంగయ్య, నాయకులు జలంధర్, శంకరయ్య, మునీర్, ప్రభాకర్, జంగయ్య, ఐలయ్య, లక్ష్మణ్, రైతులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకోవాలి

- రిటైర్డ్ సీనియర్ సివిల్ జడ్జి సాంబ శివరావు



కేసులు పరిష్కరిస్తున్న రిటైర్డ్ సీనియర్ జడ్జి

చేవెళ్లటౌన్, డిసెంబర్ 29: డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన వారు లోక్ అదాలత్‌లో తమ కేసులను పరిష్కరించుకోవాలని రిటైర్డ్ సీనియర్ సివిల్ జడ్జి సాంబశివరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మద్యం తాగి వాహనాలు నడపడం నేరమన్నారు. వాహనదారులు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. లోక్ అదాలత్‌లో 107 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఐ సైద్దులు, ఎస్ఐ విఠల్ రెడ్డి, పోలీసులు సిబ్బంది కవిత, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కోర్టు నోటీసు**

**మహారాజశ్రీ Pril. జూనియర్ సివిల్ జడ్జ్ గారి కోర్టులో, షాద్‌నగర్**

O.S.No.85 OF 2023

గట్టుపల్లి ప్రసన్న మరియు ఇతరులు ... వాదులు

మరియు

తహసీల్‌దార్ మరియు ఇతరులు ... ప్రతివాదులు

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది యేమనగా శ్రీమతి గట్టుపల్లి ప్రసన్న మరియు ఇతరులు వారసత్వం సర్టిఫికేట్ కావాలి అని పైన సూచించిన కోర్టులో దావా వేసినారు. కావున ఎవరికైనా అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్నయెడల తేది:10-01-2024 న ఉ॥ 10:30 ని॥లకు పైన కోర్టులో మీరు గాని, మీ తరపున న్యాయవాది కాని హాజరుకాగలరు. లేని యెడల ఏక పక్ష నిర్ణయం తీసుకొనబడును.

"BY COURT ORDER"

**పాతపల్లి కృష్ణారెడ్డి, జి.సుమతి,** అడ్వకేట్స్
ఇం.నెం.13-191/1, సావర్కర్ (క్రిష్టయన్) కాలని,
షాద్‌నగర్ - 509216, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ
సెల్: 9848346234, 9440791703.

## కూరగాయల కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



సాయంత్రం కూరగాయల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రంగారెడ్డి జిల్లా డీఎంవో ఛాయాదేవి, మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట వెంకటరంగారెడ్డి

చేవెళ్లటౌన్, డిసెంబర్ 29: చేవెళ్ల మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సాయంత్రం కూరగాయల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీఎంవో ఛాయాదేవి అన్నారు. శుక్రవారం చేవెళ్ల మార్కెట్ కార్యాలయంలో సాయంత్రం కూరగాయల కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరంగారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలో క్యారెట్, బీట్‌రూట్, కూరగాయలు రైతులు అధికంగా పండిస్తున్నారని, వాటి అమ్మకానికి పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల గ్రామ సర్పంచ్ బండారి శైలజ, సొసైటీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, సెలెక్షన్ గ్రేడ్ సెక్రెటరీ అపర్ణ, చేవెళ్ల మార్కెట్ కమిటీ ఇన్‌చార్జి కార్యదర్శి మహేందర్, డైరెక్టర్లు వెంకటేశ్, మహేశ్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



ఇబ్రహీంపట్నంరూరల్, డిసెంబర్ 29 : లారీ ఢీకొన్న ప్రమాదంలో ఓ మహిళా మృతి చెందిన ఘటన ఇబ్రహీంపట్నం బస్టాండు సమీపంలో సాగర్ రహదారిపై శుక్రవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి చెందిన వరికుప్పల ఎల్లమ్మ (55) శుక్రవారం ఉదయం తన భర్తతో కలిసి ప్రజాపాలనలో జీరాక్స్ పేపర్లు ఇవ్వాలని సాగర్‌రహదారిపై జీరాక్స్ సెంటర్‌కు చేరుకున్నారు. ఫారాలను తీసుకుని మోటర్‌సైకిల్‌పై వెళ్తున్న సమయంలో (ఏపీ07 టీజీ 3489) నెంబర్‌గల లారీ మోటర్ సైకిల్‌ను వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. దీంతో ఎల్లమ్మ ద్విచక్ర వాహనంపై కిందపడింది. వెనకాలే ఉన్న లారీ ఆమె నడుముపై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందింది. ఎల్లమ్మ భర్త కిష్టయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని ఆస్పత్రికి తరలించారు. ఎల్లమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం మార్చురీకి తరలించారు. మృతురాలి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించాలి



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న మల్‌రెడ్డి రంగారెడ్డి

మంచాల, డిసెంబర్ 29 : ప్రజా సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ జాటోతు నర్మద అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజా సమస్యల పట్ల అధికారులు ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలన్నారు. సభలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడారు. సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ కేవీవీ ప్రసాద్‌రావు, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

ఆమనగల్లు, డిసెంబర్ 29 : గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామంలో శుక్రవారం రూ. 11 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, రూ.7.50 లక్షలతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనాన్ని సర్పంచ్ గోదాదేవితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలుపుతానన్నారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్, ఎంపీపీ నేనావత్ అనిత, ఎంపీటీసీ నిట్ట మంగమ్మ, మాజీ జడ్పీటీసీ సభ్యుడు సంజీవ్ యాదవ్, మాజీ ఎంపీటీసీ నారాయణ, నాయకులు సత్యం, తెల్గమల్ల జగన్, కృష్ణానాయక్, వస్పుల శ్రీకాంత్, ఫరీద్ పాల్గొన్నారు.

## బస్సు కోసం డీఎంకు వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మంచాల, డిసెంబర్ 29 : మండలంలోని లింగంపల్లి గ్రామానికి ఉదయం, సాయంత్రం బస్సుసౌకర్యం కల్పించాలని బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం డీఎంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల నాయకుడు మహేందర్ మాట్లాడుతూ..గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. డీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి : 91827 77665
తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962